కాజులూరు మండలం ఉప్పుమిల్లిలో తడిసి ముద్దయిన ధాన్యాన్ని బయటకు తెస్తున్న రైతులు

సామర్లకోట మండలం నవరలో ధాన్యం రాశిపై బరకాలు కప్పుతున్న రైతులు

ప్రకృతి కన్నెర్ర

- కునుకు లేని రైతన్న • తెరిపివ్వని వానలు • తడిసి ముద్దయిన ధాన్యం
- ఏటా తప్పని నష్టాలు • భరోసా కల్పించలేకపోతున్న ప్రభుత్వం

కళ్లాల్లో తడిసిన ధాన్యం రాశులను పరిశీలిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు రాజశేఖర్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత నాలుగు రోజులుగా ఓ వైపు అన్నదాతలపై ప్రకృతి కన్నెర్ర చేస్తుంటే కళ్లాల వద్దే రేయింబవళ్లు పండించిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు కునుకు లేక రైతన్నలు పడరాని పాట్లు పడుతున్నారు. మరో వైపు వారికి భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బుధవారం కూడా జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. పలు మండలాల్లో నేలను తాకిన వరిచేల నుంచి, తడిసి ముద్దయిన ధాన్యం రాశుల నుంచి మొలకలు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. దీంతో ఎప్పుడు తెరుపు ఇస్తే అప్పుడు ధాన్యాన్ని ఆరబెట్టేందుకు పలువురు రైతులు కంటిమీద కునుకు లేకుండా రేయింబవళ్లు కళ్లాల్లోని రాశుల వద్దే కాపలాగా ఉంటున్నారు. బరకాల అద్దెలు తడిసి మోపెడవుతుంటే అదనపు భారం మోస్తున్నారు. మరోవైపు నేలను తాకిన వరి కంకులను పైకి లేపేందుకు ప్రయత్నిస్తున్నా మోకాలి లోతు నీటిలో వీలు పడడం లేదు. దాంతో చేసేదేమీ లేక కళ్లదుటే చేతికి అంది వచ్చిన పంటను పలువురు అలానే వదిలేశారు. కొందరు కళ్లాల్లోకి చేరిన నీరును బయటకు తీసేందుకు వ్యయప్రయాసలు పడుతున్నారు.

అంచనాల్లో వ్యవసాయ శాఖ

కాకినాడ జిల్లాలో 20 మండలాల్లో 123 గ్రామాల్లో వరి పంటకు నష్టం జరిగినట్లుగా వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఎక్కువగా పిఠాపురం మండలంలో 16 గ్రామాలు, కరపలో 14, కాజులూరులో 14, కాకినాడ రూరల్ లో 13, పెదపూడిలో 9, కిర్లంపూడిలో 8, తాళ్లరేవులో 7, ప్రత్తిపాడులో 6, సామర్లకోటలో 6, పెద్దాపురంలో 5, గొల్లప్రోలులో 5, శంఖవరంలో 4, న్యూ కొత్తపల్లిలో 3, తొండంగిలో 3, తుని తొండంగి ఏలేశ్వరం గ్రామాల్లో రెండేసి, గండేపల్లి, కోటనందూరు మండలాల్లో ఒక్కో గ్రామంలో వర్షం ప్రభావంతో నష్టం జరిగినట్లు అంచనాకు వచ్చారు.

ధాన్యం నుంచి మొలకలు వస్తున్నాయి

ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి 20 ఎకరాలు కౌలుకి తీసుకుని బొండాలు రకం ధాన్యాన్ని సాగు చేశాను. ఈసారి దిగుబడి ఆశాజనకంగానే వస్తుంది. 8 ఎకరాలు కోత కోసి దాన్యం రాశిగా ఉంచాను. మొత్తం తడిసి మొలకలు వస్తోంది. ఎకరాకు 20 బస్తాలు చొప్పున నష్టం వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలి.

జంపన కష్ణంరాజు, కౌలు రైతు, కోలంక, కాజులూరు మండలం

1.63 లక్షల ఎకరాల్లో రబీలో వరి సాగవ్వగా 80 వేల ఎకరాల్లో కోతలు పూర్త య్యాయి. ప్రధానంగా ఆరు మండలాల్లో సుమారు 6 వేల ఎకరాల్లో కోయని వరి నేలను తాకినట్లుగా ప్రాథమిక అంచనాకు వచ్చారు. సుమారు 7 వేల ఎకరాల్లో వరి పనలపై ఉంది. 7 వేల ఎకరాల్లో సుమారుగా 21 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కళ్లాల్లోనే ఉండి పోయింది.

నిబంధనలతో రైతు తలమునకలు

ప్రభుత్వం ధాన్యం కొనుగోలులోనూ, ప్రకతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించడంలో, నష్టం అంచనాలను రూపొందించడంలో పలు నిబంధనలను విధించడంతో రైతులు తలమునకలవుతున్నారు. జిల్లాలో వేలాది మంది రైతులు నష్టపోగా కేవలం పొలంలో నేలకొరిగిన పంటకు మాత్రమే పరిహారాన్ని అంచనా వేసి ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. పలుచోట్ల ధాన్యం కళ్లాల్లో తడిచి మొలకలు వస్తున్న వాటికి నష్టపరిహారం ఇవ్వమని, కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే ధాన్యాన్ని కొంటామని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నూకల శాతాన్ని ఎక్కువగా చూపి మిల్లర్లు సొమ్ముతో కోత విధిస్తున్నారని పలువురు రైతులు తెలిపారు.

పొంచివున్న మరో గండం

ఈ నెల 6 తర్వాత బంగాళాఖాతంలో తుపాను ఏర్పడనుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అన్నదాతలు మరింత ఆందోళన చెందుతున్నారు. 8వ తేదీ నాటికి అల్పపీడనంగా మారే అవ కాశం ఉందని క్రమంగా బలపడి తుపానుగా మారుతుందన్న సూచనలతో పంటను ఎలా కాపాడుకోవాలని అయోమయంలో పడ్డారు.

నిండా ముంచుత్ను వానలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వరుస భారీ వర్షాలతో రైతులు నిండా మునిగి పోయామని, తమను అకాల వర్షాలు ముంచేస్తున్నాయని దాళ్వా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 22 వేల ఏకరాల్లో వరిసాగు జరిగింది. దానిలో 9800 ఏకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. మరో 2 వేల ఏకారాల్లో ధాన్యం కళ్ళాలపై ఉండి తడిసి ముద్దయ్యాయి. బుధవారం ఉదయం 8 గంటలకు కాస్త ఎండ కాసిందని బరకాలు తొలగించి ధాన్యం ఆరబెట్టు కుం దామనుకుంటే కనీసం ఒక్క గంట సైతం విరామం లేకుండా వరుసగా వర్షం తేలికపాటిగా కురుస్తూనే ఉంది. ఉదయం 10 గంటల నుండి వాన వరుసగా కురుస్తూనే ఉండడంతో ధాన్యం రాశులను ప్లాస్టిక్ బరకాలతో కప్పి సంరక్షించుకునే పనిలో రైతులు పడ్డారు. బుధవారం ఉదయం నాటికి సామర్ల కోటలో 8.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. అదే పరిస్థితి కొనసాగితే దాళ్వా పంట తమకు చేతికి అందే అవకాశం లేదని పి.వేమవరం గ్రామానికి చెందిన రైతులు ఆచంట కొండ, రాసంశెట్టి దొరబాబులు చెప్పారు. తడిచిన, రంగుమారిన ధాన్యంను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

అచ్చంపేటలో తడిసిన వరి పంటను పరిశీలిస్తున్న ఎడి సత్య

1200 ఎకరాల్లో పంట ప్రాథమిక నష్టం: ఎడి సత్య

కాగా మండల పరిధిలో వర్షాల ప్రభావంతో సుమారు 1200 ఎకరాల వరి పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు మండల వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య చెప్పారు. బుధవారం అచ్చంపేట, గొంచాల గ్రామాల్లో వర్షంలోని పంట నష్టంను పరిశీలించినట్లు చెప్పారు.

కాజులూరు మండలంలో నేల నంటిన వరి పంటను పరిశీలిస్తున్న జెడి విజయకుమార్

ధాన్యం కొనుగోలు చేయాలి

తడిసిన ధాన్యం రాసులపరిశీలించిన జిల్లా కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - కాకినాడ

నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసు కోవాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదపూడి మండలం కరకుదురులో కళ్లాల్లో ధాన్యం అరబెట్టిన రైతులను కలిసి బుధవారం వర్షం వస్తున్న కళ్లాల్లో తడిసిన ధాన్యం ఒబ్బిడి చేసుకునే పనిలో ఉన్న రైతాంగం పడుతున్న ఇబ్బందులను జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ పరిశీలించారు. వెంటనే రైతు భరోసా కేంద్రం విఎఎ, మండల ఎంఒతో ఫోన్లో మాట్లాడి రైతుల ఇబ్బం దులను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కౌలుదారులతో సాగులో వున్నారని, వారిని ఆదుకోవాలని, జిల్లా స్థాయి అధికారులు అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించి, నిబంధనలు సడలించి కొనుగోలు చర్యలు తీసు కోవాలని రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టం నమోదుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆరుదల నిబంధన వల్ల రైతుకు తీవ్ర నష్టం వస్తుందని, ధాన్యం కొనుగోలుకు అధికారులు చర్యలు తీసు కోవాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంట బీమా కూడా కౌలు రైతుకు అందడం లేదని కౌలు రైతులు వాపోయారు. కౌలు చట్టం 2019 మార్చేస్తే కౌలుదారులకు కార్డులు వస్తాయని రాజశేఖర్ తెలిపారు. రైతులు అడపా శ్రీనివాస్, పెమ్మనబోయిన సత్యనారాయణ, పి.శివ, నక్క వెంకన్న, పారంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తడిచిన ధాన్యం కొనుగోలు చేస్తాం : జెడి

ప్రజాశక్తి - కాజులూరు

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని ఆర్యవటం, తీపర్రుజాపాలెం గ్రామాల్లో అకాల వర్షంతో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. వర్షాలు తగ్గాక నష్ట పోయిన పంటను వ్యవసాయ శాఖ సిబ్బంది అంచనా వేస్తారన్నారు. పిమ్మట జిల్లా ఇన్చార్జి డీకి నివేదిక పంపిస్తామన్నారు. కళ్లాల్లో ఉన్న ధాన్యం అమ్ముకోదలచినట్లయితే వెంటనే రైతులు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని, ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కూరాడ డ్రెయిన్లో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో వర్షపు నీరు తొలగడం లేదని రైతులు చెప్పడంతో వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేసేలా మిల్లర్లతో మాట్లాడతామన్నారు. ఆయన వెంట ఎం. అశోక్, జడ్పిటిసి వసుమ వెంకట సుబ్బారావు, స్థానిక రైతులు ఆనాల వెంకటకృష్ణ, యాళ్ల అంజి బాబు రాయుడు సత్యనారాయణ ఆనాల వెంకన్న, కౌలు రైతులు ఉన్నారు.

దాచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులుడ

రామిరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

దాచూరి రామిరెడ్డి అమరజీవని, ఉద్యమాల రథసారధి అని యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఐ.ప్రసాదరావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ హోంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభ కాకినాడ జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు కె.వి.వి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా రామిరెడ్డి చిత్రపటానికి మాజీ రాష్ట్ర కార్యదర్శి వర్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యవక్త గా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ రామిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమం కోసం 16 సంవత్సరాల సర్వీసు స్వచ్ఛందంగా వదులుకున్నారని, మరి నేటితరం ఉపాధ్యాయ సమస్యల కోసం చేసే పోరాటాలకు ఆమడదూరంలో ఉంటోందన్నారు. నేటి సమస్యలకు పరిష్కారం ఉపాధ్యాయుల ఐక్య పోరాటాలు ద్వారానే సాధ్యం అని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి టి. అన్నా రాము మాట్లాడుతూ రామిరెడ్డి ఎంఎల్సిగా ప్రజల గళాన్ని శాసనమండలిలో వినిపించి, సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నాలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని, చారిత్రక సంఘటనలు తీసివేస్తూ, శాస్త్రీయ దక్పథం నుంచి మధ్య యుగాల నాగరికతను ప్రోత్సహించే విధంగా విద్యా విధానం మార్పులు చేస్తోందని మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరవర్మ అన్నారు. సి.ఐ.టి.యు, రాష్ట్ర పెన్షనర్ నాయకులు సత్తిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనతో కార్మిక సంఘాలను, నాయకులను అణిచివేత స్తుందని, భారత రాజ్యాంగ ఆశయాలకు విరుద్ధంగా పయనిస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోగా అప్పారావు, గిరిధర గోపాల్, గోవిందరాజులు, జిల్లా కార్యదర్శులు సాయిరాం, సీతారామయ్య, వీరబాబు, సూరిబాబు, నాగమణి, కనకదుర్గ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

విశాఖ ఉక్కును ప్రయివేటుపరం కానివ్వం

ప్రజాశక్తి - కాకినాడ

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ ప్రధాన పోస్టల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబు, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేశ్వరరావులు మాట్లాడారు. మూడు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 9,000 కోట్లకు అమ్మాలని చేసిన నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 32 మంది బలిదానాలతో, 62 మంది పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో, 30 గ్రామాల ప్రజలు తమ వ్యవసాయ భూమిని త్యాగం చేస్తే విశాఖ ఉక్కును పోరాడి సాధించుకున్నామని తెలిపారు. 30 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే నవరత్న హోదా కలిగిన విశాఖ ఉక్కుని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ కానివ్వమని ప్రతిజ్ఞబునారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రజల సంపదతో నిర్మించుకున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ నకిలీ దేశభక్తిని ప్రచారం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో 13 లక్షల పోస్టులు ఖాళీలు ఉండగా, ఉద్యోగాల కోసం ఎదురుచూసే చదువుకున్న నిరుద్యోగులకు ఈ ప్రైవేటీకరణ విధానం శాపంగా మారిందన్నారు. రెండు సంవత్సరాల నుంచి విశాఖ ఉక్కు గేటు వద్ద కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాల ఫలితంగానే నేటికీ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయలేకపోతున్నారని, ఈ పోరాటాన్ని రాష్ట్ర ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు మరింత ఉధృతం చేస్తేనే విశాఖ ఉక్కును కాపాడు కోగలుగుతామని తెలిపారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి మా పని అయిపోయిందని చేతులు దులుపుకోవడం కాకుండా, పోరాడుతున్న ప్రజా సంఘాలతో, కార్మిక సంఘాలతో కలిసి రావాలని, లేని పక్షంలో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, నగర అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివేల వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ, ఆఫీస్ కార్యదర్శి రాణి, అమత, పెన్షనర్స్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచరపు సత్తిరాజు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఎస్.నిర్మల, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకులు రాజా, వరహాలు, సాహిత్, సీపీఐ జిల్లా కార్యదర్శి కమిరెడ్డి బోరకొండ, ఏఐటియుసి నాయ కులు పెడిరెడ్ల సత్య నారాయణ, కేశవరావు, అప్పలరాజు, మహిళ సమాఖ్య కార్యదర్శి జి.లోవరత్నం, పప్పు ఆది నారాయణ, ఎం.సత్యనా రాయణ, కాశీ విశ్వనాథ్, సూరి బాబు, టిఎన్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్రి రాజారావు, నాయకులు బురయ్య, ఎం.బాబూరావు, శ్రీను, వీరబాబు, సురేష్, నగర కార్యదర్శి గంగాధర్, ఐఎఫ్టియు నాయకులు భైరవస్వామి, బంగారు సత్యనారాయణ, వి.మనోజ్, ఆర్.నాగేశ్వరరావు, జి.దుర్గారావు, రామకృష్ణ, ఏవి.రమణ, ఎఐసిసిటియు నాయకులు నరసరాజు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న తూరంగి గ్రామస్తులు

సామాజిక స్థలాల కబ్జా ఆపాలి

తూరంగి పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల తదితర 9 గ్రామాలకు గత 12 ఏళ్లుగా ఎన్నికలు లేక పాలకవర్గం కూడా లేకపోవడంతో సామాజిక స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని, భూకబ్జా దారులు, వారికి సహాకరించే నాయకులకు ఇదొక పండగలా మారిందనీ సిపిఎం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక స్థలాలు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద తూరంగి గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 217/26 గల పార్క్ స్థలాన్ని కాలనీలో అభివృద్ధి చేయాలని ప్రజలు ఎళ్లతరబడి కోరుతున్నా దీనిని అభివృద్ధి చేయకుండా నాయకులు అమ్ముకుంటూన్నారని, అభివద్ధి అనేది వీరికి ఏమాత్రం పట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పార్క్ స్థలానికి కాలనీ వాసుల ఒత్తిడితో ఒక వైపు ఉత్తరం వైపు అభివృద్ధి చేసుకుంటుంటే కబ్జాదారులు మరో వైపు దక్షిణం వైపు పార్క్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారన్నారు. ఆక్రమణకు గురతున్న పార్క్ స్థలానికి తక్షణం అధికారులు ఫెన్సింగ్ వేయాలని, పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అజయ్ డిమాండ్ చేశారు. తూరంగి ప్రభుత్వ భూముల పరిరక్షణకు, సామాజిక స్థలాల రక్షణకు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శితో ఈ సమస్యలపై చర్చలు జరిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యంపై ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి

భారీ వర్షాలపై తాళ్లరేవులో అధికారుల సమీక్ష

ప్రజాశక్తి- తాళ్లరేవు

భారీ వర్షాల వల్ల తడిసిన ధాన్యంపైన, వరి పనల పైన 5 శాతం ఉప్పు ద్రావణాన్ని చల్లాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంతి అన్నారు. ఉప్పు ద్రావణం చల్లడం ద్వారా నష్టం తగ్గించవచ్చని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ఆదేశాలు మేరకు తాళ్లరేవు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బికెల్లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయని, రైతాంగం ఆందోళన చెందవద్దని అన్నారు. పలుచోట్ల ఉన్న అడ్డుకట్టల వల్ల పంట పొలాల్లో నీరు దిగక రైతాంగం ఇబ్బందులు దృష్టికి వచ్చాయన్నారు. మండలంలో పలుచోట్ల వేసిన అడ్డుకట్టలను ఉపాధి హామీ పథకం ద్వారా వెంటనే తొలగించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం మండలానికి 5 ట్రాక్టర్లు అదనంగా కేటాయించారని వాటిని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. మండలంలో గోనె సంచుల కొరత లేదని ఆర్బికెల్లో సంచులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నీట మునిగిన పంట పొలాల్లో చిన్నచిన్న కాలువల ద్వారా నీరు పోయే విధంగా రైతాంగం ఏర్పాటు చేయాలని తెలిపారు. ధాన్యం ఏ విధంగా ఉన్నా కొనుగోలు చేస్తా మని అన్నారు.

తాళ్లరేవులో భారీ వర్షాలపై సమీక్షిస్తున్న అధికారులు. అధికారులు

సచివాలయ పంచాయితీ అధికారులు రైతుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పోతురాజు, ఇఒపిఆర్డి మల్లాడి భైరవమూర్తి, మండల పరిషత్ సూపరింటెం డెంట్ మోహన్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

నీటి సమస్య గురించి అడిగావా..?
సారు నీళ్లు నములుతున్నారు..!!

వర్షాలకు గ్రామాలు జలమయం

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలో బుధవారం ఉదయం సుమారు మూడు గంటలసేపు కురిసిన భారీ వర్షానికి మండలంలోని పల్లపు ప్రాంతాలు జలమయమ య్యాయి. సుంకర పాలెం పంచాయతీ గురజాపు వారి వీధి పూర్తిగా నీట మునిగింది. తాళ్లరేవు లో పరదేశమ్మ వారి వీధి పొంగి పొర్లింది. సుంకరపాలెం, పి. మల్లవరం,పోలేకుర్రు, చొల్లంగి ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. మండలంలో పలుచోట్ల వేసిన అడ్డుకట్టల వల్ల పంట కాలవలు, ఊట కాలువలలో నీరు ఎటు వెళ్లక పోవడంతో ఆ నీరు గ్రామాల్లోకి చేరింది. ఊట కాలువలకు వేసిన అడ్డుకట్టలను వెంటనే తొలగించాలని సుంకర పాలెం ఎంపిటిసి గుత్తుల శ్రీనివాస్ కోరారు.

సుంకరపాలెంలో అడ్డుకట్ట ను చూపుతున్న ఎంపిటిసి శ్రీనివాస్

30,441 హెక్టార్లలో వరి కోతలు పూర్తి

- 2,657 హెక్టార్లలో నేలకొరిగిన వరి

- ఏరువాక కోఆర్డినేటర్ నరసింహారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

కాకినాడ జిల్లాలో 65,352 హెక్టార్లలో వరి సాగవుతుండగా 47 శాతం 30,441 హెక్టార్లలో వరి కోతలు పూర్తయ్యాయని పెద్దాపురం ఏరివాక కేంద్రం కోఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు బుధవారం తెలిపారు. 2,657 హెక్టార్లలో వరి పొలాలు నేలకు ఒరిగాయన్నారు. 2,007 హెక్టార్లలో వరి పనలపై ఉందన్నారు. 510 హెక్టార్ల వరి కుప్పలు వేయగా, 2,318 హెక్టార్ల వరి పంట కళ్లాల్లో ఉందన్నారు. కళ్లాలపై ఉన్న ధాన్యం 20,718 మెట్రిక్ టన్నులు ఉంటుందన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరి పంటకు నష్టం జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారుల సూచనలు పాటించి వరి పంటను కాపాడుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ ఆలోచనలు అవసరం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ భాస్కర్

శాస్త్రీయమైన దృక్పథంతో ఆలోచించి పనిచేస్తే ప్రస్తుత సమాజంలో జీవన నైపుణ్యాలు ప్రతీ ఒక్కరు మెరుగుపర్చుకోవచ్చని అద్దేపల్లి విజయభాస్కర్ వివరించారు. మాధవపట్నం జమునా నగర్ బాల మందిరంలో అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ ట్రస్టు, జిల్లా జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో తోలుబొమ్మలాట కళా మందిరంలో మూడో రోజు బుధవారం సమ్మర్ క్యాంపులో జీవన నైపుణ్యాలపై అద్దేపల్లి ఉదయ భాస్కర్ వివరిం . సమస్యలు -పరిష్కార నైపుణ్యాలు అనే అంశంపై దీక్షితుల సుబ్రహ్మణ్యం అవగా హన కల్పించారు. ఆయా సందర్భాల్లో ఎలా వ్యవహరించాలో ఉదాహరణలతో విద్యా ర్థులకు వివరించారు. విద్యార్థులు సృజనాత్మకమైన, శాస్త్రీయమైన ఆలోచనలతో ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమానికి బాల మందిరం వ్యవస్థాపక కన్వీనరు అంగర గోపాలకృష్ణ (కృష్ణశ్రీ) అధ్యక్షత వహించారు. ఈ నెల 8వ తేదీ వరకూ సమ్మర్ క్యాంపు తరగతులు కొనసాగుతాయని కన్వీనర్ కృష్ణశ్రీ వివరించారు.

జగ్గంపేట సర్కిల్‌లో ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి జగ్గంపేట

జగ్గంపేటలో మాట్లాడుతున్న ఎస్‌పి సతీష్‌కుమార్

జగ్గంపేట సర్కిల్ కార్యాలయం పరిధిలోని కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి పోలీస్ స్టేషన్లను కాకినాడ ఎస్‌పి సతీష్ కుమార్ బుధవారం పర్య వేక్షించారు. ఈ సందర్భంగా ఆయన జగ్గంపేట పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ నేషనల్ హైవేలో ప్రమాదకర ప్రదేశాలను పర్యవేక్షించి అక్కడ కట్టుదిట్టమైన రక్షణ చర్యల తీసుకోనున్నట్టు తెలిపారు. మొదటిగా జగ్గంపేట సీసీ కెమెరాలను పరిశీలించి పట్టణంలోని జనరద్దీ, వాహన రద్దీ విషయాలపై అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై గంజాయి తదితర అక్రమ రవాణా లను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. రౌడీయిజంపై ఉక్కు పాదం మోపుతా నన్నారు. సీఐ సూర్య అప్పారావు, జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్‌లు ఆయన వెంట ఉన్నారు. **గండేపల్లి** పోలీస్ స్టేషన్‌ను బుధ వారం ఎస్‌పి ఎస్ సతీష్ కుమార్ సందర్శించారు. జగ్గంపేట సీఐ బి. సూర్య అప్పారావు, ఎస్ఐ వై గణేష్ కుమార్‌లు ఎస్‌పి సతీష్‌కుమార్ సూచించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - యానాం

ఇనుము దొంగిలించిన ఘటనలో నలుగురు వ్యక్తులను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ శేరు నూకరాజు తెలిపారు. ఈ నెల 2వ తేదీన దరియాలతిప్ప వద్దనున్న కెఐడి-6 రియాన్స్ ఇండస్ట్రీస్‌లో ఐరన్ ప్లేట్స్‌ను దొంగిలించిన కేసులో దరియాలతిప్పకు చెందిన రేవు అజయ్ కుమార్, రేవు మల్లేశ్వరరావు, దాసరి ధనకేసులు, చప్పిడి వెంకట రమణలను అరెస్ట్ చేసి సబ్ కోర్టుకు హాజరు పరచగా రిమాండ్ విధించారన్నారు. మరొక నిందితుడు నల్లా రాజు పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి చెందింది. గత నెల 27న జాతీయ రహదారి ఆటోనగర్ టయోటా షోరూం సమీపంలో ఒక ద్విచక్ర మోటారు సైకిల్ స్కూటీ వేగంగా నడుపుతూ ఒక మహిళను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఆమెకు గాయాలయ్యాయి. ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు బొమ్మూరు పోలీసులు తెలిపారు. మృతురాలి వివరాలు తెలిస్తే ఫోన్ నెంబర్లు 9440796533, 9866063391 చేయాలని కోరారు.

రూ. 10 లక్షల విలువ గల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం జాతీయ రహదారిపై సుమారు రూ.10 లక్షల విలువైన భారీ గంజాయి పోలీసులు పట్టుకున్నారు. సీలేరు నుంచి రాజమహేంద్రవరం వైపునకు ఒక వ్యాన్ లో గంజాయి తరలిస్తున్నట్లు పోలీసుకు సమాచారం వచ్చింది. దీనిపై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్‌ఐ సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి సాయి మాధవి ఫంక్షన్ హాల్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. దీనిలో గంజాయి తరలిస్తున్న వ్యాన్ పట్టుబడింది. సుమారు 200 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. దీని విలువ సుమారు రూ. 10 లక్షలు ఉంటుందన్నారు. వీరి నుంచి ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఉండ్రాజవరం సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడిందని ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్ తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కోరం లేని కారణంగా ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి నిర్ణయం మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

యోగ, చెస్ శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి- నల్లజర్ల

లయన్స్ క్లబ్ దూబచర్ల, పార్ట్ ఇండియా స్పర్ధ నల్లజర్ల శాఖ ఆధ్వర్యంలో యోగ, చెస్ ఉచిత శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభమయ్యాయి. లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు వీటిని ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల్లో అంతర్గతంగా దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ప్రతిపాటి వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. యోగా మాస్టర్ రాజారావు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 8గంటల వరకూ 30 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. దీన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు.

9న ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ రూరల్ అచ్యుతాపురంలో నిర్వహించనున్నారు. ఈ నెల 9న కాకినాడ ఉదయం 3:00 గంటల నుండి తెలుగుదేశం ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు టిడిపికాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చి తనదైన శైలిలో తన కంటూ ఒక ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ను తలుచుకొంటూ, ఆయన రాజకీయంలో ఓసీకుటుంబాల మార్పులు నేటి తరం యువతకు తెలిసే విధంగా ఉండాలని ఉద్దేశంతో ఈ శతజయంతి ఉత్సవాలు ఏర్పాటు చేసినట్లు నవీన్ తెలిపారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలు మూలల నుండి పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, యువతీ, యువకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఉత్సవాల అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికీ విందు ఏర్పాటు చేస్తున్నట్లు నవీన్ తెలియజేశారు. శత జయంతి ఉత్సవాలకు జిల్లా, మండల, గ్రామ స్థాయి టిడిపి శ్రేణులు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నవీన్ పిలుపునిచ్చారు.

ఉపాధి కూలీలకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ రాంజీ నగర్ ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధి కూలీ లకు ప్రమాదం తప్పి ంది. రాంజీ నగర్ లో ఊట కాలు వ పనులు చేస్తున్న ఉపాధి కూలీ లకు తుప్పలు బాగా చేస్తుండగా పాము మీటర్ల పొడవున్న పొడ పాము కనిపిం చింది. కూలీ లు ఆ పామును చంపి ప్రమాదం నుంచి బయటపడ్డారు.

కూలీలచేతిలోహతమైనపాము

యానాం వార్తలు

ఫ్రెంచ్ కెనాల్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

క్రాస్ బండ్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గానికి తాగునీరు ప్రవహించే పిల్లంక - బ్రహ్మపురి మధ్యన ఉన్న ఫ్రెంచి కెనాల్ వద్ద నిర్మాణం చేస్తున్న క్రాస్‌బండ్ పనులను బుధవారం ఆర్ఎఒ మునిస్వామి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవిధంగా ఫ్రెంచి కెనాల్ నుంచి వచ్చే నీరు ప్రవాహం బాగా తగ్గిందని ఈ నేపథ్యంలో ఆ ప్రదేశంలో క్రాస్‌బండ్ నిర్మిస్తున్నామని అక్కడ నుంచి మోటార్ల ద్వారా నీటిని ఫ్రెంచ్ కెనాల్ కాలువలోనికి ఎత్తిపోస్తున్నామన్నారు. దీంతో కీలకమైన యానాం బైపాస్ చెర్వుల్లోను 55 ఎకరాల చెరువులను పూర్తిస్థాయిలో నింపుతున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి నల్లచెరువు, దరియాలతిప్ప తదితర ప్రాంతాల్లోని రక్షిత మంచినీటి చెరువులకు వెళుతుందన్నారు. ఫ్రెంచి కెనాల్ నుంచి నీటిని తరలించేందుకు ఇప్పటికే ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, తాను ధవళేశ్వరం సూపరిం డెంట్ ఇంజినీరును కలిసి సమస్యను తెలిపామన్నారు. ఈ వేసవిలో తాగు నీటి ఎద్దటి తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుక న్నట్లు తెలిపారు.

స్కాలర్ పొందేందుకు ఇకెవైసి తప్పనిసరి

2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి యానాంలోని ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థిని విద్యార్థులు స్కాలర్‌షిప్ పొందడానికి సంబంధిత బ్యాంకులో ఇకెవైసి చేయించుకోవాలని ఆది ద్రావిడ అండ్ షెడ్యూల్ ట్రైబ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రేవాడ కృష్ణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరూ పిఎఫ్ఎంఎస్ ద్వారా స్కాలర్‌షిప్ అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయడానికి తమ బ్యాంక్ అకౌంట్స్‌ను సంబంధిత బ్యాంకులో ఎన్‌పిసిఐ తో లింక్ చేయించుకోవాలని కోరారు.

ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డిని సన్మానిస్తున్న దాట్ల దేవదానం రాజు, అధ్యాపక బృందం

పిన్సిపల్ భాస్కర్ రెడ్డికి సన్మానం

డాక్టర్ ఎస్ఆర్‌కె కళాశాలలో ప్రిన్సిపల్ వరుగు భాస్కర్ రెడ్డి పుదువై కలైమామణి అవార్డు పొందిన సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వ ర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత డాక్టర్ దాట్ల దేవదానం రాజు, కొండూరి రామరాజు పాల్గొని పుదువై కలైమామణి అవార్డు యొక్క విశిష్టతను గూర్చి వివరించారు. అనంతరం ఆయను అధ్యాపకుల బృందం సన్మానించి అభినందనలు తెలియజేశారు.

సభకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ పెండెం దొరబాబు

6న మత్స్యకార సదస్సు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు బాసటగా ఉండేందుకు మత్స్యకార సదస్సును నిర్వహిస్తున్నట్లు పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు తెలిపారు బుధవారం పార్టీ నాయకులతో అమీనాబాద్ ఫిషింగ్ హార్బర్ వద్ద ఈ నెల 6వ తేదీన మత్స్యకార సదస్సు నిర్వహించేందుకు స్థలాన్ని పరిశీ లించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల అభివద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ వద్ద నిర్వహించు మత్స్య కార సదస్సుకు రాష్ట్రమంత్రి సీదిరి అప్పలరాజు, మోపిదేని వెంకటరమణ, పొన్నాడ సతీష్, పలువురు ఎంఎల్‌ఎలు, ఎంపిలు తదితర నాయకులు హాజరై రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న పథకాలపై వివరిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కారే సుధ శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, సర్పం చులు నక్క మణికంఠ, ఉమ్మడి జాను, పాలని దొరబాబు, కర్రీ చిన్నారావు, దావీదు, ఎంపిటిసిలు పాల్గొన్నారు

శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి -య.కొత్తపల్లి

కాకినాడ సెజ్ పరిధిలోగల గ్రామీణ యువతి యువకులకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఉచితంగా నిపుణలైన కంప్యూటర్ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ, విద్య, కెరీర్ ప్లానింగ్‌పై, కుట్టుపని, చీర పెయింటింగ్, డిజైనర్ బ్లౌజ్ స్టిచింగ్‌లో శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా మూలపేటలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ, మహిళా అభివద్ధి నైపుణ్య కేంద్రంలో శిక్షణ పూర్తిచేసుకున్న 61 మంది అభ్యర్థులకు మండల అభివద్ధి అధికారి వి.అబ్రహీంలింకన్, ఎ శ్రీనివాస రావు, మేనేజర్, పి ఆర్, ట్రైనింగ్స్ లైఫియస్ ఫార్మా ప్రతినిధులు బుధవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఏంతో నాణ్యమైన శిక్షణను అందించి తమలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన అరబిందో ఫౌండేషన్ ప్రతినిధులకు ఈ సందర్భంగా మహిళలు, యువతకతజ్ఞతలు తెలిపార. కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై పర్యవేక్షణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రతి ఇంటి నుంచి తప్పనిసరిగా చెత్తను సేకరించాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన 33 వ డివిజన్‌లోని లచ్చిరాజు వారి వీధి, మార్కెట్ ప్రాంతాలలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బహుళ అంతస్తుల భవనాల వద్ద పూర్తిస్థాయిలో చెత్త సేకరణ జరగకపోవడాన్ని గుర్తించారు. పై అంతస్తులలో ఉండే ప్రజల నుంచి కూడా చెత్తను సేకరించేలా చూడాలన్నారు. తడి పొడి చెత్త సేకరణ, చెత్తను విభజించి ఇస్తున్న విధానాన్ని పర్యవేక్షించి పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ట్రెజరీ పరిధిలోని పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ విధిగా ఈ నెల పదో తేదీలోగా ఇకెవైసి చేయించుకోవాలని ట్రెజరీ అధికారి ఎండి సలీంఖాన్ కోరారు. ఈకెవైసి చేయించుకోని పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ పెన్షన్ పొందే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నెల 10వ తేదీలోగా ట్రెజరీ కార్యాలయంలో చేయించుకోవాలని ఆయన కోరారు.

ఆదిత్యలో నాక్ గుర్తింపుపై సక్సెస్ మీట్

ప్రజాశక్తి - గండేపల్లి

పుట్టిన రోజు సందర్భంగా సతీష్ రెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఆదిత్య ఇంజినీరింగ్ అటానమస్ కళాశాలకు నాక్ ఎ-ప్లస్‌ప్లస్ వచ్చిన సందర్భంగా సక్సెస్ మీట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ అటానమస్ కళాశాలకు గుర్తింపు రావడానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డీన్స్, విభాగాధిపతులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందిని అభినందించారు. అనంతరం సతీష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిత్య ట్రాన్స్‌పోర్ట్ విభాగం ఇన్‌ఛార్జ్ వి హెచ్.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బంది అందరికీ స్వీట్స్ పంచిపెట్టారు.

పిహెచ్‌సి విశ్రాంతి భవన నిర్మాణానికి శంకుస్థాపన

- నెక్కంటి సీ ఫుడ్స్ నిధులు మంజూరు

ప్రజాశక్తి - జగ్గంపేట

గోపీచంద్‌ను సత్కరిస్తున్న సర్పంచ్ సుగుణ రావు, గ్రామపెద్దలు

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి పిహెచ్‌సి భవన నిర్మాణానికి నెక్కంటి సీఫుడ్స్ ఆధ్వర్యంలో రూ.15 లక్షలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా బుధ వారం నెక్కంటి సీఫుడ్స్ అడ్మిన్ మేనేజర్ గోపీచంద్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాట్రావులపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అనంతరం గోపీచంద్‌ను సర్పంచ్ పిట్ట సుగుణ రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు, గ్రామపెద్దలు ఘనంగా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ సుగుణరావు మాట్లా డుతూ నెక్కంటి సంస్థ గ్రామాన్ని దత్తత తీసుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, ఉప సర్పంచ్ సూరిమిల్లి రాంబాబు, టిడిపి నాయకులు కంటే రామారావు, ఏలేటి జమ్మి బాబు, బిక్కిన బాబి, వెన్న వీరబాబు, దమరసింగ్ మధు, సాయి రమేష్ డాక్టర్ చంద్రమౌళి పాపయ్య శాస్త్రి, కొండేపూడి శ్రీను, పిహెచ్‌సి డాకర్లు రాజశేఖర్, విజయ్ విష్ణు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జూన్ 30 నాటికి రీ-సర్వే పూర్తికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టిన అర్బన్ రీ సర్వే కార్యక్రమాన్ని సమగ్ర సమాచారంతో వేగవంతంగా పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులు, టి పి ఎస్ లు, సూపర్వైజరి అధికారులతో కమిషనర్ బుధవారం సమీక్షించారు. ఇప్పటివరకూ జరిగిన సర్వే ప్రక్రియ, సాధించిన ప్రగతి, ఇతర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కమిషనర్ మాట్లాడుతూకాకినాడ కార్పొరేషన్ పరిధిలో దాదాపు తొమ్మిది వేల సర్వే నంబర్లలో ఉన్న 84 వేల అసెస్మెంట్ నెంబర్లను అనుసంధానం చేసే ప్రక్రియ స్పష్టమైన సమాచారంతో ఉండాలన్నారు. పతి ఒక్క సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియను జూన్ 30వ తేదీ నాటికల్లా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా జరిపే క్రమంలో ఇప్పటికే సంబం ధిత ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చామని, ప్రజల్లో అవగాహన కల్పించా మని చెప్పారు. ప్రజలు కూడా రీ సర్వే ప్రక్రియకు సహకారం అందించాలని కమిషనర్ కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

A.S. No. 6/2014

Between :

మెర్ల వీర వెంకట నారాయణమ్మ వగైరా ...అప్పిలెంట్స్

మరియు

చలికి వెంకయ్యమ్మ వగైరా ...రెస్పాండెంట్స్

To,

R8 : **గారపాటి అన్నపూర్ణ**, W/o. గంగాదేవ్, కాట్రావులపల్లి, జగ్గంపేట, పెదపూడి మండలం, కాకినాడ JCJ

R9 : **కాలతూరి లక్ష్మి**, W/o. కృష్ణ, వడ్లమూరు, మండపేట మండలం, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

R10 : **వల్లూరి కృష్ణమ్మ**, W/o. కృష్ణయ్య, వడ్లమూరు, మండపేట మండలం, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

R11 : **మార్ని మనెమ్మ**, W/o. సుబ్బారావు వడ్లమూరు, మండపేట మండలం, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

R12 : **వల్లూరి సీతామహాలక్ష్మి**, W/o. చిట్టిబాబు వడ్లమూరు, మండపేట మండలం, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

R13 : **బొల్లు మంగలక్ష్మి**, W/o. తెలీదు వడ్లమూరు, మండపేట మండలం, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

...8 నుండి 13 రెస్పాండెంట్స్

పై నెంబర్ అప్పీల్‌లో 8 to 13 Respondents అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 08-05-2023.** కాబట్టి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా తేదీ **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించడమగును.

వాయిదా తేది : **08-05-2023**

చిన్నం సాయిబాబా రెడ్డి

కాకినాడ. ది.03-05-2023 అడ్వకేట్, శాంతి నగర్, కాకినాడ, సెల్: 94401 78894

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, తాడిమళ్ల గ్రామం, డోర్ నెంబరు 3-52 కాపురస్తులు గణసాల కంబాలమ్మా, భర్త: వెంకన్న అను నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **K6574728** ది. 28-04-2023న మా ఇంటి నుండి తాడిమళ్ల సెంటర్‌లోని జిరాక్స్ కోసం వెళ్ళుచుండగా దారి మార్గంలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల నాకు అందచేయగలరు.

గణసాల కంబాలమ్మా
భర్త: వెంకన్న, తాడిమళ్ల గ్రామం
నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా
సెల్: 8501078565

వైద్య సేవల కోసం గర్భిణుల పడిగాపులు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఆలమూరు రోడ్డులోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో గర్భిణులు వైద్య సేవల కోసం ఎదురుచూస్తున్నారు. వైద్యం కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒపి, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు అత్యవసర కేసులు చూడాల్సి ఉంది. అయితే అనేక సందర్భాల్లో ఉదయం 10 గంటలైనా ఒపి ప్రారంభం కావట్లేదని రోగులు చెబుతున్నారు. ఉదయం తొమ్మిది గంటలకే వచ్చి నిరీక్షించాల్సి వస్తుందని వాపోతున్నారు. మండపేట పట్టణమే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతి రోజూ 250 నుంచి 280 మంది వరకు రోగులు వైద్య సేవలు పొందేందుకు ఇక్కడికి వస్తుంటారు. బుధవారం ఉద యం 10:30 గంటలు దాటినా గర్భిణుల ఒపి ఆరంభం కాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. వైద్యం కోసం సుమారు గంటసేపు నిరీక్షించారు. వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సెల్‌ఫోన్ లైట్ తోనే గర్భిణుల ఒపి గదిలో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఇప్పటికైనా సమయపాలనతో కూడిన వైద్య సేవలు అందించాలని కోరుచున్నారు. ఈ విషయంపై డిసిహెఒ డాక్టర్ ఎన్‌పి.పద్మశ్రీరాణి వివరణ కోరగా సమావేశంలో ఉన్నానని మరల ఫోన్ చేస్తాను చెప్పారు.

వైద్య సేవల కోసం నిరీక్షిస్తున్న రోగులు

చిన్నారి కుటుంబానికి ఎన్‌ఆర్‌ఐ చేయూత

ప్రజాశక్తి - కాజులూరు

గత రెండు రోజుల క్రితం కారులో ఊపిరాడిక మృతి చెందిన చిన్నారి అఖిలాండేశ్వరి కుటుం బానికి ఎన్‌ఆర్‌ఐ చింత గణేష్ చేయూతనిచ్చారు. పేదరి కంలో బతుకుతున్న చిన్నారి అఖిలాండేశ్వరి తల్లి ఆదిలక్ష్మికి యానం ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ చింత గణేష్... విశ్రాంత ఉపాధ్యాయులు ప్రముఖ కవి దాట్ల దేవదానం రాజు చేతు మీదుగా రూ. 25 వేలు అంద జేసి గృహ నిర్మాణానికి తన వంతు సాయం చేస్తానని హా మీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కంబాల వీరబాబు దాట్ల ఆనంద్ పరామర్శించారు.

బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న దృశ్యం

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు

డిఎస్‌పి హెచ్చరిక

ప్రజాశక్తి-కోటనందూరు

మండల కేంద్రమైన కోటనందూరులో చేపల మార్కెట్ ఆవరణలో యువతపై సామూహిక అత్యాచారం జరిగినట్లుగా ఫేస్ బుక్ అకౌంట్ ద్వారా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్‌పి, దిశ డిఎస్‌పి, తుని రూరల్ సీఐ సన్యాసిరావు, స్థానిక ఎస్‌ఐ స్వామి నాయుడు బుధవారం కోటనందూరు మండలంలో విస్తతంగా తనిఖీలు నిర్వహించి, విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో పెద్దాపురం డిఎస్‌పి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెనుముచ్చు ప్రవీణ్ కుమార్ అనే యువకుడు తన ఫేస్బుక్ ఎకౌంట్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లుగా నిర్ధారించారు. ఇతను పై కేసు నమోదు చేశామని తెలిపారు. అన్నారు. ఈ ప్రచారానికి సంబంధించి మహిళ వాగ్మూలం ప్రకారం తనపై ఎటువంటి అత్యాచారం జరగలేదని, తనపై తప్పుడు ప్రచారం చేసి తన పరువు తీసిన వారిపై కేసు నమోదు చేయాలని మహిళ డిఎస్‌పి కి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఫేస్బుక్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఫేస్‌బుక్‌లో ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు.

ఉచిత విద్యకు 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

15లోగా దరఖాస్తుకు అవకాశం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విద్యాహక్కు చట్టం ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు 1వ తరగతిలో ఉచిత విద్యా కోసం ప్రవేశం కల్పించుటకు రెండో విడతగా ఈ నెల 6 వ తేదీ నుండి 15వో తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సామర్లకోట ఎంఇఒ వై శివరామకృష్ణయ్య బుధవారం తెలిపారు. చెప్పారు. మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తి అయినప్పటికి 25 శాతం సీట్లు భర్తీ పూర్తి కాలేదని, చాలా తక్కువ స్థాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకూ మరో అవకాశం ఇచ్చిందని సిఎస్ఇ.ఎపి.జివోవి.ఇన్ సైటు ద్వారా దరఖాస్తు చేసుకోవా లన్నారు. ఈ విషయాన్ని మండల పరిధిలో అందరు ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కంప్యూటర్ ఆపరేటర్‌లు, సిఆర్‌పిలు, ఇతర విద్యా సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించాలని సీట్లు భర్తీకి సహకరించాలని ఎంఇఒ విజ్ఞప్తి చేశారు. 1వ తరగతిలో చేరిన విద్యార్థికి 10వ తరగతి వరకూ ఉచిత విద్య అందుతుందని చెప్పారు. ఈ అవకాశం అర్హత గల విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు.

రోటరీ నూతన క్లబ్ ఆవిర్భావం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో రోటరీ జిల్లా 3020లో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్‌కు రోటరీ ఇంటర్నేషనల్ నుంచి గుర్తింపు వచ్చినట్లు డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.భాస్కరరామ్, క్లబ్ సలహాదారులు గాలి రాఘవయ్య తెలిపారు. క్లబ్ అధ్యక్షులుగా గుం పుల వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా ఆకుల రాజీవ్, కోశాధికారిగా తుమ్మెద సత్తిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో మిడ్ టౌన్‌కి చార్టర్ రావటం పట్ల క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ ఇంజె శేఖం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, గోడితిప్ప

టెండరు నోటీసు

రి.క. నెం. /2023 తేది.01-05-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం పరిధిలోని గోడితిప్ప గ్రామపంచాయితీకి 2023-2024 సం॥నకు అవసరమైన ఈ క్రింది అయిటమ్‌లు సరఫరా నిమిత్తం గోడితిప్ప గ్రామపంచాయితీ కార్యాలయంలో ది. 06-05-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 02.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.సం.	వస్తు వివరములు	టెండరు ధరావత్తు
1	ముగ్గు, బ్లీచింగ్ మరియు ఇతర ప్రజారోగ్య సామాన్లు	రూ. 100.00లు
2	స్టేషనరీ సామాన్లు మరియు బుక్స్ ఫారములు సప్లయ్ చేయుటకు	రూ. 100.00లు
3	మంచినీటి సరఫరాకు సంబంధించి విడిభాగములు సప్లయ్ చేయుటకు	రూ. 100.00లు

సం/- **సిహెచ్.శ్రీదేవి,** సర్పంచ్, గ్రామపంచాయితీ, గోడితిప్ప

ఎస్.రాజమోహన్, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, గోడితిప్ప

గ్రామపంచాయతీ కార్యాలయం, అల్లవరం

టెండరు నోటీసు

రి.క. నెం. 8/2023 తేది.02-05-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం పరిధిలోని అల్లవరం గ్రామపంచాయితీకి 2023-2024 సం॥నకు అవసరమైన ఈ క్రింది అయిటమ్‌లు సరఫరా నిమిత్తం అల్లవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో ది. 10-05-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 02.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున ఆసక్తి గల టెండరుదారులు ఈ దిగువ తెలిపిన ధరావతు సొమ్ము చెల్లించి రశీదు టెండరునకు జతపరచి టెండర్లు దాఖలు చేసుకొనవలెను. టెండరు షరతులు తదితర విషయములు గ్రామపంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకోవలెను. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు, ఏ కారణమూ చూపకయే టెండర్లు వాయిదా వేయుటకును, రద్దు చేయుటకును పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

వ.సం.	వస్తు వివరములు	టెండరు ధరావత్తు
1	2023-24 సంవత్సరమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపోక్లోరైడ్ లిక్విడ్ సప్లయ్ చేయుటకు మరియు ఇతర ప్రజారోగ్య సామాన్లు	రూ. 200.00లు
2	2023-24 సంవత్సరమునకు గాను స్టేషనరీ సామాన్లు సప్లయ్ చేయుటకు	రూ. 200.00లు
3	2023-24 సంవత్సరమునకు గాను మంచినీటి సరఫరాకు సంబంధించి విడి భాగములు సప్లయ్ చేయుటకు	రూ. 100.00లు
4	2023-24 సంవత్సరమునకు గాను బుక్స్ మరియు ఫారములు సామాన్లు సప్లయ్ చేయుటకు	రూ. 100.00లు

గమనిక: 1. టెండర్లు ఏ కారణము చేతనైన రద్దుచేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని పంచాయితీ కార్యదర్శి వారికి అధికారము కలదు.

సం/- **బి.బాలవేణి**, సర్పంచ్, గ్రామపంచాయితీ, అల్లవరం, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సం/- **ఎస్.రాజమోహన్,** పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, అల్లవరం, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మహారాజశ్రీ స్పెషల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో

C.C. No. 111/2019

ఫిర్యాది: అన్నమారెడ్డి దుర్గాప్రసాద్

మరియు

ముద్దాయి: తంగిరాల రాజకుమార్

నిందితుడు హాజరు నిమిత్తం సెక్షన్ 82 సి.ఆర్.పి.సి. ప్రకారం వేయించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై నెంబర్ గ్రంధములో ముద్దాయి తంగిరాల రాజకుమార్, తండ్రి: యోహాన్, నివాసం: డోర్ నెం. క్వార్టర్ నెం. 398/జి, వెస్ట్ రైల్వే కాలనీ, నియర్ రాజరాజనరేంద్ర కళ్యాణమండపం, ఎ.సి. గార్డెన్స్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా వారికి ఎన్.బి.డబ్ల్యూ వారెంటు జారీ కాబడి పై నెంబరు కేసులో ఎన్.ఐ. యాక్టు సెక్షన్ 138 క్రింద కేసు నెం. 111/2019 కేసులో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుమానించబడినారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. మీపై అరెస్టు వారెంటు జారీచేయుటకు దారి తీసినది. సదరు వారంటు అమలు జరుపుటకు మీరు పరారీలో ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై **ది. 08-5-2023 సం॥రం తేదీన** పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.00 లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియ జేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

ఫిర్యాది తరుపు అడ్వకేట్

G.N.V.S.CH.Y.PRASAD

తణుకు Advocate, Tanuku

తేది:02-05-23 Cell: 7799235999

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: AT AMALAPURAM

E.P.No. 77 /2015 IN O.S.No. 35 /2010

Between:

Mantha Nagamani ...DHr

AND

Meduri Satyanarayana @ M.S. Narayana (died) and others ...JDrs

To.

Meduri Hemaraju, s/o. Late Satyanarayana @ M.S. Narayana, Garage Foreman Officer, SE Railway, Ranchi District, Jarkhand State Sahu Apartment, Type B quarter, near Kali Mandir, Ranchi District, Hathiya Division, Jarkhand State. ...3rd JDr

The Dhr filed the above EP against you and other JDrs, for recovery of decree debt, by way of attachment of your salary through the garnishee 'Drawing Officer, Divisional Personal Officer (Settlement), South Eastern Railway Hathiy Division, Ranchi District, Jharkand State, under Or.21, R.48 and Sec.60 CPC and send the same to the Hon'ble court. The Hon'ble court ordered notices to you several times under Or.21 R.48 CPC but you intentionally evading to receive the notices. Hence the Hon'ble court ordered notices by way of substituted service by way of this paper publication.

The EP stands posted to 08-05-2023. So, you are hereby called upon to attend before the Hon'ble court **on 08-05-2023** either personally or through an advocate and to put in appearance. Otherwise the matter will be decided in exparte.

(As per orders of the Hon'ble court)

Sri KUDUPUDI ASHOK

Advocate for DHr, Amalapuram, Dr. B.R. Ambedkar Konaseema District

Amalapuram, 03-05-2023 State of A.P